తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# పాత బంగారం

In this series, we would like to bring you golden oldies from early issues of Telugu Velugu, the news journal of the Telugu Literary and Cultural Association. We are indebted to Nehru Cherukupalli garu, who has lovingly preserved these old issues and made them available for republication. Publishing these in this electronic form will, we hope, allow a new generation of Telugu lovers to enjoy these classics.

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

## ఆశాలత

*Sattiraju Suryaprasad (Published 1974)*

ఆలయంలో ఉండి అన్నీ తిలకిస్తూ
ఆశలను రేకెత్తిస్తూ అంతలోనే నిరాశ చేస్తూ
ఆశా ఊహలలో ఉర్రూతలూగిస్తూ
గతాన్ని మరచి భవిష్యత్తుకెదురు చూస్తూ
ఆశా నిరాశల మధ్య అల్లిబిల్లిగా
గజిబిజిగా వుండే జీవితాలనే
ఎండిపోయిన మోడులను చిగురింపజేసి
పుష్పింపజేసి ఫలింప చేస్తావో
ప్రళయ రుద్రుడిలా భస్మమే చేస్తావో
హే భగవాన్ !

కడుపునిండా తిండిలేని కరువు కాలంలో
కరువు బత్తెం పెంచినా సరిపోని కలికాలంలో
ఆశా సౌధాలను నిర్మించుకొని
అహర్నిశలూ అలమటిస్తూ

ఆశా నిరాశల మధ్య కొట్టు మిట్టాడుతూ

పరుగులు తీసే కాలంలో పరవళ్ళు త్రొక్కుతూ

అంబరానికి నిచ్చెన వేస్తూ

ఆలస్యానికి పరిహసిస్తూ
నడిసముద్రములోని నౌకలా
మునుగుతూ తేలుతూ
ఆశించిన ఆశల మల్లెలు
పరిమళిస్తాయో? వాడిపోతాయో?

ఆకాశాని కెగరలనే ఆశయాలతో
అష్టకష్టాలు పడి వ్యయ ప్రయాసలకోర్చి

ప్రయోగాలు చేసి పరిశీలన చేసి

విజ్ఞానం పొంది వికాసంపొందాలని విద్యార్థి ఆశ

ఉన్నత సౌధాలను నిర్మించుకొని

ఆదర్శ మూర్తిగా అన్ని రంగాలందు

అఖండ జ్యోతిలా వెలుగొందే
వరుడు కావాలని అబల ఆశ

అవనిలో అశాంతితో
అడవులలో మండే దావాగ్నిలాంటి

బాధలు తొలగిపోయే అదృష్టం వచ్చి

ఆనందం పండాలని గృహిణుల ఆశ

దారిద్ర్యం తొలగిపోయి ధనలక్ష్మిని వరించి

దర్జాగా తిరగాలని దరిద్రుని ఆశ

చీకటిని చీల్చి వెలుగును విరజిమ్మి

అజ్ఞాన మనెడి అంధకారమును బాసి

జ్ఞానోదయము కలిగి ముక్తినొందాలని

భగవంతుని నమ్మిన భక్తుని ఆశ

ఆశాలత పందిరి కెగబ్రాకే కాలం వస్తుందా?

ఆశలు ఆశలుగానే నిల్చిపోతాయా?

Post your comments on this article